కార్మికుల కృషితోనే నగరం పరిశుభ్రం

- చెత్త వేరు చేయడంలో ప్రజలకూ అవగాహన పెంచాలి
- కలెక్టర్ పమేలా సత్పతి
- నగరపాలక సంస్థ ఆవరణలో వైద్య శిబిరం ప్రారంభానికి హాజరు



కార్మికురాలికి పీపీఈ కిట్ అందిస్తున్న కలెక్టర్, మేయర్

కార్పొరేషన్, సెప్టెంబర్ 24: పారిశుధ్య కార్మికులు చక్కగా నగరాన్ని శుభ్రం చేయడంతో పాటు ప్రజలు తమ ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేసి అందించేలా అవగాహన కూడా కల్పించాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మంగళవారం పారిశుధ్య విభాగం కార్మికులు, సిబ్బందికి హెల్త్ క్యాంపు నిర్వహించారు. నగరపాలక సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని మేయర్ యాదగిరి సునీల్‌రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం మేయర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికుల కృషి వల్లే నగరం పరిశుభ్రంగా ఉంటున్నదని, ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు విధుల్లో నిమగ్నమై తమ ఆరోగ్యం గురించి మరిచిపోతారనే ఉద్దేశంతో నగరపాలక సంస్థ ద్వారా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్మికుల కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఒక హెల్త్ కార్డును అన్ని వివరాలతో త్వరలోనే అందిస్తామన్నారు. ప్రతి రోజూ ఆ కార్డుతోనే విధులకు హాజరు కావాలన్నారు. పనిలో ఎక్కడైనా అనారోగ్య సమస్య వస్తే హెల్త్ కార్డులోని వివరాల ప్రకారం వైద్యులు సులభంగా చికిత్స చేయడానికి వీలుంటుందన్నారు. ప్రత్యేకంగా మేయర్, కమిషనర్ చొరవ తీసుకొని హెల్త్ కార్డు అందించడంతో పాటు కార్మికుల కుటుంబాలకు భరోసా కల్పిస్తూ రూ.2 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కూడా నగరపాలక సంస్థ ద్వారా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. మేయర్ సునీల్‌రావు మాట్లాడుతూ, నగరపాలక సంస్థ కార్మికుల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా తమ పాలకవర్గం పని చేస్తున్నదన్నారు. పారిశుధ్య కార్మికుల కోసం ఎంత చేసినా తక్కువేనని, వారి శ్రమకు వెలకట్టలేమన్నారు. ఈ సందర్భంగా కార్మికులకు నగరపాలక సంస్థ ద్వారా లైఫ్ ఇన్సూరెన్స్ స్కీం పత్రాలు, వైద్య పరీక్షల కోసం ప్రత్యేక హెల్త్ కార్డులు, కార్మికుల రక్షణ కోసం 15 రకాల వస్తువులతో కూడిన పీపీఈ కిట్లను కలెక్టర్, మేయర్, అదనపు కలెక్టర్, కమిషనర్ పంపిణీ చేశారు. అనంతరం నగరపాలక సంస్థలోని పౌర సేవా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలకు అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, అదనపు కమిషనర్ సువార్త, డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, అసిస్టెంట్ కమిషనర్ వేణుమాధవ్, కార్పొరేటర్లు గుగ్లిళ్ల జయశ్రీ, మాధవి, ఐలేందర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు హెల్త్ కార్డులు

అక్టోబర్ 2న పంపిణీకి ఏర్పాట్లు • రాష్ట్రంలోనే మొదటిసారిగా అమలు



పారిశుధ్య కార్మికులకు అందించనున్న హెల్త్ కార్డులు

కార్పొరేషన్, సెప్టెంబర్ 24: కరీంనగర్ నగరపాలక సంస్థ మరో సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్య రక్షణకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో ఏ కార్పొరేషన్‌లో కూడా లేని విధంగా ప్రతి పారిశుధ్య కార్మికుడికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన హెల్త్ కార్డును అందించనున్నది. దీంతో పాటు రూ.2 లక్షల వరకు ఇన్సూరెన్స్ కోసం కూడా నగరపాలక సంస్థ ప్రీమియం చెల్లించి కార్మికులకు బీమా కల్పించనున్నది. అక్టోబర్ 2న ప్రతి కార్మికుడికి హెల్త్ కార్డులను పంపిణీ చేసేందుకు నగరపాలక సంస్థ ప్రణాళికలను సిద్ధం చేసింది.

పూర్తి వివరాలతో హెల్త్ కార్డు

పారిశుధ్య విభాగంలో పని చేస్తున్న 1015 మంది కార్మికులకు పూర్తి వివరాలతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని తెలియజేసేలా హెల్త్ కార్డును సిద్ధం చేస్తున్నారు. ఈ హెల్త్ కార్డులో పారిశుధ్య కార్మికుడి పేరు, పని చేస్తున్న ప్రాంతంతో పాటు ఫోన్ నంబర్లు, బ్యాంకు వివరాలు, ఆరోగ్య, ప్రమాద బీమా పథకాలు, ఆరోగ్య శ్రీ, ఇతర వివరాలను కూడా నమోదు చేయనున్నారు. అలాగే వారి ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన బీపీ, బ్లడ్ గ్రూప్, హైట్, బరువు, గతంలోని ఆరోగ్య పరిస్థితి వివరాలు, వారి అలవాట్లు, వైద్యులు చేసిన సూచనలు, షుగర్ లెవల్స్ ఇతర అన్ని వివరాలను కూడా ఈ కార్డులో నమోదు చేస్తారు. ఈ వివరాలతో పాటు ఈ కార్డులో కార్మికులు ఎక్కడైనా వైద్యం కోసం వెళ్లినప్పుడు ఆయా వైద్యులు, దవాఖాన వివరాలు, ఏ అనారోగ్యంతో వచ్చారు.. ఇచ్చిన వైద్యం, తిరిగి వైద్యుడికి చూపించుకోవాల్సిన తేదీ, ఇతర వివరాలను కూడా నమోదు చేసుకోవడానికి వీలుగా పేజీలను ఏర్పాటు చేశారు. దీంతోపాటు ఆయా కార్మికులకు నగరపాలక సంస్థ నుంచి పీపీఈ కిట్ల ఏయే తేదీల్లో అధికారులు అందించారు. వాటిల్లో ఏయే వస్తువులు ఉన్నాయన్న వివరాలను కూడా ఈ కార్డులో నమోదు చేసేలా ఏర్పాట్లు చేశారు. అలాగే వివిధ వ్యాధులపై అవగాహన కల్పించేలా కూడా వివరాలను అందిస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయ ఆవరణలో చేపట్టిన హెల్త్ క్యాంపులో ప్రతి కార్మికుడికి ఆరోగ్యపరీక్షలు చేసి పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. మొత్తానికి ఈ హెల్త్ కార్డు వల్ల కార్మికులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని అధికారులు చెబుతున్నారు.

విద్యార్థినులకు వైద్య పరీక్షలు

తిమ్మాపూర్ రూరల్, సెప్టెంబర్ 24: ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో విద్యార్థినులతో పాటు, తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 200 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డా. ప్రణవ్, డా. పద్మజా, డా. జువేరియా తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు గడువు 30

చొప్పదండి, సెప్టెంబర్ 24: ఓపెన్ స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్ అడ్మిషన్స్ కోసం ఈ నెల 30 తేదీలోగా అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకోవాలని పట్టణంలోని ఎక్సెంట్ హైస్కూల్ కరస్పాండెంట్ దేవానంద్, కోఆర్డినేటర్ విజయ్ కుమార్ తెలిపారు. పూర్తి వివరాలకు ఎక్సెంట్ హైస్కూల్‌లోని అధ్యయన కేంద్రంలో లేదా 9652608597, 9848947288 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పట్టణ పరిశుభ్రత అందరి బాధ్యత

హుజూరాబాద్ టౌన్, సెప్టెంబర్ 24: పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని మున్సిపల్ చైర్పర్సన్ గందె రాధిక తెలిపారు. మంగళవారం పట్టణంలోని 7వ వార్డులో డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే కేసీ క్యాంపులోని మైనారిటీ పాఠశాల ఆవరణలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా గందె రాధిక మాట్లాడుతూ.. పరిసరాల్లో చెత్తాచెదారం వేయకూడదని, మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. తద్వారా దోమల బెడద ఉండదని, విష జ్వరాల నుంచి తమను తాము రక్షించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.కిషన్ రావు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్ ప్రతాప రాజు, ఆశ కార్యకర్త, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి జూడో పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, సెప్టెంబర్ 24: వరంగల్‌లో ఈ నెల 25 నుంచి జరుగనున్న 68వ రాష్ట్రస్థాయి పాఠశాలల అండర్-14 జూడో పోటీలకు నగరంలో గల సప్తగిరి కాలనీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్న మహ్మద్ రేయాన్ ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు అంతటి శంకరయ్య పేర్కొన్నారు. మహ్మద్ రేయాన్ +50 కిలోల విభాగంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి పోటీలలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యాడన్నారు. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముల్కూరి రాజేందర్, కార్పొరేటర్ బుచ్చిరెడ్డి, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి భాషవేణి వేణుగోపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

సెయింట్ జార్జ్ పాఠశాలలో ఆరోగ్య శిబిరం

కొత్తపల్లి, సెప్టెంబర్ 24 : కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల(సీబీఎస్ఈ)లో రెండు రోజుల పాటు విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించారు. మంగళవారం సూర్య చెస్ట్ హాస్పిటల్‌కు చెందిన వైద్యులు విద్యార్థులకు శ్వాసకు సంబంధించిన పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల చైర్మన్ డా. పీ ఫాతిమారెడ్డి మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం ఒక విభాగంలో ఆరోగ్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్య చెస్ట్ హాస్పిటల్ వైద్యుడు వినయ్‌కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ భార్గవ్, అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

సైదాపూర్, సెప్టెంబర్ 24: జాగీర్‌పల్లిలోని ఓ ఇంట్లో వంకాయగూడెం గ్రామానికి చెందిన చిన్నబత్తుల రాజయ్య అక్రమంగా నిలువ చేసిన 16 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ తిరుపతి తెలిపారు. అలాగే బోనగిరి గ్రామానికి చెందిన మోతీలాల్ వద్ద 5క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

జీపీ కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లందకుంట, సెప్టెంబర్ 24: శ్రీరాంపల్లి గ్రామ పంచాయతీ కార్మికుడిగా విధులు నిర్వహిస్తున్న చిలుక తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా, దహన సంస్కారాల కోసం కుటుంబ సభ్యులకు ఎంపీవో రాజేశ్వర్‌రావు రూ.10 వేల నగదు అందజేశారు. ఇక్కడ పంచాయతీ సిబ్బంది వీరన్న రాములు, ప్రశాంత్, మల్లేశ్, రామారావు తదితరులు ఉన్నారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

జమ్మికుంట, సెప్టెంబర్ 24: భార్య కాపురానికి రావడం లేదనే మనస్తాపంతో జమ్మికుంటకు చెందిన సాయికిరణ్(23) గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. పట్టణ సీఐ రవి తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని దుర్గాకాలనీకి చెందిన సాయికిరణ్ మూడు నెలల క్రితం వరంగల్‌లోని శివనగర్‌కు చెందిన యువతిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. నెల తర్వాత భార్య పుట్టింటికి వెళ్లింది. రెండు నెలల నుంచి ఎన్నిసార్లు ఫోన్ చేసినప్పటికీ రాలేదు. దీంతో సోమవారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. బంధువులు హుజూరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి తండ్రి మల్లేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఆయన చెప్పారు.

అదనపు కట్నం వేధింపులతో వివాహిత బలవన్మరణం

రాంనగర్, సెప్టెంబర్ 24: నగరంలోని కట్టరాంపూర్‌కు చెందిన వివాహిత భర్త అత్తామామల అదనపు కట్నం వేధింపులకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కట్టరాంపూర్‌కు చెందిన సంఘం శ్రావణికి ఫిబ్రవరి 25న అజయ్ కుమార్ అనే యువకుడితో వివాహం జరిగింది. వివాహమైన కొంతకాలానికే భర్త అజయ్ అత్తామామలు ఉపేంద్ర, ఆంజనేయులు అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడం ప్రారంభించారు. వేధింపులు భరించలేక శ్రావణి మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ ఇన్‌స్పెక్టర్ కోటేశ్వర్ తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య: కలెక్టర్

తిమ్మాపూర్, సెప్టెంబర్ 24: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యతోపాటు డ్రెస్సులు, బుక్స్ కూడా ఉచితంగా అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు వసతులను సద్వినియోగం చేసుకొని, ఉన్నత చదువులకు మార్గం సుగమం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, డీఈవో జనార్దన్‌రావు, ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటిని అందించాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 24: గ్రామాల్లో ప్రజలకు స్వచ్ఛమైన నీటిని ఆటంకాలు లేకుండా అందించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. మండలంలోని మహాత్మా నగర్‌లో గల మిషన్ భగీరథ కార్యాలయంలో మిషన్ భగీరథ సహాయకుల శిక్షణ శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలకు నిత్యావసరమైన నీటిని అందించే బాధ్యత మీపై ఉందని, దానిని సమర్థవంతంగా నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం రామకృష్ణ కాలనీలోని పలు వీధుల్లో పర్యటించారు. ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఎండీలో దసరాకు నిర్వహించే రాంలీలా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకల పోస్టర్లు ఆవిష్కరించారు.

వచ్చే నెలలో మల్టీపర్పస్ పార్క్ ప్రారంభం: మేయర్

కార్పొరేషన్, సెప్టెంబర్ 24: కరీంనగర్‌లోని మల్టీపర్పస్ స్కూల్ మైదానంలో నిర్మిస్తున్న పార్క్‌ను అక్టోబర్‌లో ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. మంగళవారం నగర మేయర్ పార్కులో సాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్మార్ట్‌సిటీ ప్రాజెక్టులో దాదాపు రూ.12 కోట్లతో ఈపార్కును సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు. పార్కు పనులు కొంత ఆలస్యం అయినప్పటికీ సందర్శకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, గందె మాధవీ మహేశ్, ఐలేందర్ యాదవ్, దిండిగాల మహేశ్, నాయకులు సల్ల రవీందర్, చంద్రమౌళి, నాగసముద్రం పవన్, డీఈ అయూబ్ ఖాన్, ఏఈ గఫూర్, విద్యుత్ శాఖ డీఈ ఏఈ, ఆర్వీ అధికారి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వీణవంక, సెప్టెంబర్ 24: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం లబ్ధిదారులకు ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయనున్నట్లు మాజీ ఎంపీపీ ముసిపట్ల రేణుక-తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. నర్సింగాపూర్, బేతిగల్, బ్రాహ్మణపల్లి, రెడ్డిపల్లి, ఘన్ముక్ల, గంగారం, ఎలుబాక, మల్లారెడ్డిపల్లి, దేశాయిపల్లి, కోర్కల్, హిమ్మత్‌నగర్, కొండపాక, పోతిరెడ్డిపల్లి గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి చెక్కులు పంపిణీ చేస్తారని, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

నేటి నుంచి వయోవృద్ధుల వారోత్సవాలు

కలెక్టరేట్, సెప్టెంబర్ 24 : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని, బుధవారం నుంచి జిల్లాలో వయోవృద్ధుల వారోత్సవాలు చేపట్టినట్లు జిల్లా సంక్షేమాధికారి ఎం.సరస్వతి తెలిపారు. ఇందులో భాగంగా వయోవృద్ధులకు అవగాహన సదస్సులు, వసతి గృహాల్లోని వృద్ధులకు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అలాగే, వయోవృద్ధుల సంరక్షణ చట్టాలు, వయోవృద్ధుల హెల్ప్‌లైన్‌పై గ్రామస్థాయి అధికారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, వారి అమ్మమ్మలు, నాయనమ్మలు, తాతలతో గ్రాండ్ పేరెంట్స్ డే ఉత్సవాలు, అక్టోబర్ 1న జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ఘనంగా నిర్వహిస్తామని మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

24 నుంచి జాతీయ లోక్ అదాలత్

చిగురుమామిడి, సెప్టెంబర్ 24: ఈనెల 24 నుంచి 28 వరకు కరీంనగర్ కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని, మండలంలో కేసులు ఉన్నవారు రాజీ మార్గంలో వాటిని పరిష్కరించుకోవాలని ఎస్ఐ రాజేశ్ సూచించారు. కక్షిదారులు ఆధార్ కార్డుతో కరీంనగర్ కోర్టు లేదా చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774-All

PLOTS FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189

రోడ్డు ప్రమాదం: ఒకరి మృతి

తిమ్మాపూర్, సెప్టెంబర్ 24: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ తెలిపిన వివరాల ప్రకారం.. నుస్తులాపూర్ గ్రామానికి చెందిన మడిశెట్టి నర్సయ్య సోమవారం పని మీద కరీంనగర్ వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరగా.. మహాత్మానగర్ స్టేజీ సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీకొన్నది. నర్సయ్యకు తీవ్రగాయాలు కాగా, కరీంనగర్‌లో ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేర్పించగా, చికిత్స పొందుతూ మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు. నర్సయ్య కొడుకు రాజేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బ్రాహ్మణకుంట చెరువు పరిశీలన

చొప్పదండి,సెప్టెంబర్ 24: పట్టణంలోని బ్రాహ్మణ కుంట చెరువు ఎఫ్‌టీఎల్ శిఖం పరిధిని నీటిపారుదల శాఖ అధికారులు సుధాకిరణ్, కార్యనిర్వాహక ఇంజినీరు రూపానాయక్, ఉపకార్య నిర్వాహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు మంగళవారం పరిశీలించారు. చెరువు శిఖం, ఎఫ్‌టీఎల్ పరిధిపై సమగ్ర సర్వేచేసి నివేదికను ఇవ్వాలని అధికారులను కార్యనిర్వాహక ఇంజినీర్ ఆదేశించారు. శిఖం ఏరియా తర్వాత సుమారు 9మీటర్ల పరిధిలో చెరువు పరీవాహక ప్రాంతాల్లో ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని హెచ్చరించారు.

చలో కలెక్టరేట్ విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 24: రవాణా రంగ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ)జిల్లా అధ్యక్షుడు రవి పిలుపునిచ్చారు. నగరంలో కేడీసీసీ బ్యాంక్ ఆటో అడ్డా వద్ద మంగళవారం నిర్వహించిన ఆటో సంఘర్షణ యాత్రలో ఆయన మాట్లాడారు. చలో కలెక్టరేట్‌లో అన్ని రకాల వాహనాల డ్రైవర్లు మెకానిక్‌లో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, మల్లేశం, తిరుపతి, రాజేశం, మధుసూదన్ పాల్గొన్నారు.

ప్రజా పోరాటాలతో పార్టీని బలోపేతం చేయాలి

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 25: ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు కొనసాగిస్తూ పార్టీని బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి పిలుపునిచ్చారు. నగరంలోని మంకమ్మతోటలో గల యువజన సంఘం కార్యాలయంలో మంగవారం నిర్వహించిన యువజన మహాసభలో ఆయన మాట్లాడారు. ప్రజా పాలన అందించడంలో కాంగ్రెస్ విఫలం చెందిందని ఆరోపించారు. సమావేశంలో నాయకులు నరేశ్‌పటేల్, రఘుపతి, అఖిల్‌సింగ్, ఆకాశ్, అజయ్ పాల్గొన్నారు.

కులగణన మార్చ్ వాయిదా

తెలంగాణచౌక్, సెప్టెంబర్ 24: బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జూజుల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్‌లో తలపెట్టిన కులగణన మార్చ్ వాయిదా పడిందని ఆ సంఘ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ బదులు హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం ప్లాజా హోటల్‌లో ఉదయం పది గంటలకు బీసీల రాష్ట్రస్థాయి విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బీసీలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, సెప్టెంబర్ 24: నగరంలోని పలు ప్రాంతాల్లో పాడైన విద్యుత్ స్తంభాలు మారుస్తున్నందున విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని కరీంనగర్ టౌన్-1ఏడీఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు మెహర్ నగర్, సీతారాంపూర్‌లో కొంత ప్రాంతం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3గంటల వరకు సీతారాంపూర్, సాయిరాం నగర్, తులసీ నగర్, రెడ్డి ఫంక్షన్ హాల్ వెనుక ప్రాంతానికి విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఎమ్మెల్యే పరామర్శ

మానకొండూర్, సెప్టెంబర్ 24: మండల కేంద్రానికి చెందిన కోండ్ర ప్రహర్ష ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం పరామర్శించారు. రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు నందగిరి రవి, తాళ్లపెల్లి సంపత్‌గౌడ్, కొత్తకొండ శంకర్, కోండ్ర సురేశ్, గసిగంటి సంపత్, తాళ్లపెల్లి నరేశ్, జడల రమేశ్, ఎండీ తాజొద్దీన్, ప్రేమ్, రాంబాబు ఉన్నారు.

ఇన్‌చార్జి ఎంఈవోల కేటాయింపు

కమాన్‌చౌరస్తా, సెప్టెంబర్ 24: జిల్లా వ్యాప్తంగా ఇన్‌చార్జి మండల విద్యాశాఖాధికారులను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లాలో 16 మండలాలకు అర్హులైన హైస్కూల్ ప్రధానోపాధ్యాయులకు బాధ్యతలు అప్పగించింది. ఇందులో మానకొండూర్‌కు మధుసూదనాచారి పూర్తిస్థాయి ఎంఈవోగా కొనసానుండగా, ఇన్‌చార్జి ఎంఈవోలుగా రామడుగు-వేణుకుమార్, హుజూరాబాద్-బీ శ్రీనివాస్, గంగాధర-ప్రభాకర్ రావు, సైదాపూర్- శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ -శ్రీనివాస్, కొత్తపల్లి-అబ్దుల్ అజీమ్, ఇల్లందకుంట-రాములు, గన్నేరువరం-రామయ్య, శంకర